# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాపన్నపేటలో విద్యా సంస్థల బంద్




(మెదక్ టుడే న్యూస్ ,జూలై24 మెదక్ జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )



మండల కేంద్రమైన పాపన్నపేటతో శుక్రవారం రోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలు బంద్ విజయవంతమైందని జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య,పాపన్నపేట మండల అధ్యక్షులు పర్వయ్య,లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నీట్ లీకేజీ పైన శాంతి యుత నిరసన చేస్తున్న విద్యార్థుల ల పైన జరిపిన దాడినీ నిరసిస్తూ బంద్ సంపూర్ణ విజయ వంతమైనట్లు వారు పేర్కొన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలని,నీట్ ను రద్దు చేసి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ను విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. కళాశాలలో మధ్యాహ్నం భోజనం వెంటనే చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జశ్వంత్, ఉపాధ్యక్షులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్యాలయంలో ఉద్యోగుల ఇష్టారాజ్యం..?

**- సెల్‌ఫోన్లలో మునిగితేలుతున్న సిబ్బంది..**
**- ప్రజల ప్రశ్నలకు సమాధానమే లేదు..!**
**- పాపన్నపేట ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయ పనితీరుపై తీవ్ర విమర్శలు..**

మెదక్, జూలై 24 (మెదక్ టుడే న్యూస్):
పాపన్నపేట మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కార్యాలయంలో ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందనే ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలను పట్టించుకోకుండా కొందరు ఉద్యోగులు సెల్‌ఫోన్లలో వీడియోలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారని మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం మధ్యాహ్నం 1:20 గంటలకు కార్యాలయాన్ని సందర్శించిన విలేకరులకు కూడా ఇదే పరిస్థితి కనిపించింది. తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన కూలీలకు సరైన సమాచారం ఇవ్వకుండా, ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు చెప్పకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ప్రత్యక్షంగా గమనిం చారు.ప్రజలకు సేవలు అందిం చాల్సిన ప్రభుత్వ కార్యాలయంలో సిబ్బంది బాధ్యతారాహిత్యంగావ్యవ హరిస్తుండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. ఇలాంటి తీరుతో ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతింటోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ఈ విషయమై స్పందన కోసం పాపన్నపేట మండల ఏపీఓ బి. మైపాల్ రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించేందుకు విలేకరులు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఆయన స్పందించలేదు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పంది ంచి ఉపాధి హామీ కార్యాలయ పనితీరుపై విచారణ జరిపి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..




పటాన్ చెరు జులై 24:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే మరియు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు.తెల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హర్ష ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, అక్కడున్న కార్యకర్తలు మరియు నాయకులకు కేక్ తినిపించి కేటీఆర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. క్యాంప్ ఆఫీస్‌లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన తెల్లాపూర్ నాయకులు హర్షకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యువతను ప్రోత్సహించడంలో కేటీఆర్ గారు ఎప్పుడూ ముందుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని, ఐటీ రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఐటీ ఉద్యోగులు అందరూ కేటీఆర్‌కు వీరాభిమానులుగా ఉన్నారని, ప్రజల సంక్షేమం మరియు రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, హర్ష, కే హెచ్ వై యువసేన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాపన్నపేటలో ప్రమాద బాధితులను పరామర్శించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



పాపన్నపేట,జూలై,24, (మెదక్ టుడే న్యూస్)
మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన మరెల్లి రాములు,చిన్న కటికే రషీద్ గత వారం రోజుల క్రితం హైద్రాబాద్ శివారులో మేకలను అమ్మడానికి వెళ్లి నిద్ర రావటంతో రోడ్డు పక్కన తమ వాహనాన్ని నిలపగా, ప్రమాదవశాత్తు కంటైన్నర్ ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే మృతి



చెందారు.ఈవిషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం రోజు పాపన్నపేటలోని ఆయన స్వగృహాలకు వచ్చి ఇరువురు కుటుంబీకులను పరామర్శించారు. మరెల్లి రాములు,చిన్న కటికే రషీద్ కుటుంబాలకు,గాయపడి ఇంట్లో మంచంపై చికిత్స పొందుతున్న చిన్న కటికే గౌస్ లకు తమ వంతుగా పూర్తి న్యాయం చేస్తానని హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్,పాపన్నపేట చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కొడపాక విట్టల్, పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఎండీ.సద్దాం,మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎల్.మల్లప్ప,నాగ్సన్ పల్లి సర్పంచ్ దండెం దుర్గేశ్,కుర్తివాడ సర్పంచ్ చెట్టుకిందిశ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ ఎండీ.ఖలీం, నాయకులు దోసనీ సంగమేశ్వర్,ముషెట్టి కిష్టయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్,సుంకరి ఆంజనేయులు,బెస్త శ్రీశైలం, కుర్తివాడ ప్రసాద్ గౌడ్,క్యాశగల్ల ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులు సీతానగరం రాజు,కుమ్మరి పోచయ్య, యేసు,చిన్న కటికే ఇబ్రహీం,ఎండీ. రఫీ,ఎండీ.రషీద్,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



అమీన్ పూర్, జూలై 24:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని మహిమ మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా అనాథ



పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ... "కేటీఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు... నేటి యువతకు, భావి తరాలకు ప్రతిరోజూ ఒక ఆదర్శ ప్రాయుడు (మోడల్). ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడంలోనూ, విపత్కర పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై గళం ఎత్తడంలోనూ ఆయన చూపిన చొరవ ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకం. పదవుల్లో ఉన్నా లేకపోయినా ప్రజల కోసం నిరంతరం పరితపించే నాయకుడు కేటీఆర్. అందుకే ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవ చేయడమే మన కర్తవ్యం" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తుమ్మల దేవేందర్ రెడ్డి, ఆర్కల నిఖిల్ రెడ్డి, జయసూర్య, మహేష్, బోయిని సందీప్, బశెట్టి నాని, కొల్లూరి హేమంత్ తదితరులు పాల్గొన్నారు. వేడుక అనంతరం ఆశ్రమ పిల్లలకు కేక్, మిఠాయిలు పంపిణీ చేసి చిన్నారులతో కలిసి కాసేపు ఆనందంగా గడిపారు.

# రామచంద్రపురం ఈఎస్ఐసీ ఆసుపత్రిని సందర్శించిన బీజేపీ నాయకులు



రామచంద్రపురం జూలై 24:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురంలో గల ఈఎస్ఐసీ ఆసుపత్రిని శుక్రవారం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్య సిబ్బందిని కలిసి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరంగా ఆరా తీశారు.ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆసుపత్రి అధికారులకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అమీన్పూర్ పట్టణ జనరల్ సెక్రెటరీ ఆకుల సాయి శ్రావణ్, ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో వైభవంగా వరుణ యాగం

**- రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు కళకళలాడాలని దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక వరుణ యాగం మరియు కలశాభిషేకాలు.**



అమీన్‌పూర్, జూలై 24:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిది
సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని చెందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సూచనల మేరకు వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో



వరుణ యాగం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సకాలంలో వర్షాలు కురవాలని, వ్యవసాయ రంగం వర్ధిల్లి రైతన్నలు ఆనందంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖాధికారులు భావించారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు బీరంగూడ గుట్ట క్షేత్రంలోనూ ప్రత్యేక హోమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆదేశాలకు అనుగుణంగా కార్యనిర్వహణ అధికారి దేవనాదం మరియు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకను అంగరంగ వైభవంగా చేపట్టారు. కార్యక్రమ విశేషాలు:108 కలశాల స్థాపన: ఈ యాగంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా 108 పవిత్ర కలశాలను ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వరుణ జపం మరియు హోమం: వర్ష దేవత అనుగ్రహం కోసం వేద పండితులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా వరుణ



జపాలు, హోమాలు మరియు రుద్రభిషేకాలు జరిపించారు. భక్తుల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, అర్చకులు, ప్రధాన అర్చకులు మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... చారిత్రాత్మకమైన నాల్గవ శతాబ్దపు పుణ్యక్షేత్రమైన ఇక్కడ స్వామివారి అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ యాగం చేయడం జరిగిందని తెలిపారు. హోమం అనంతరం వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణాహుతి నిర్వహించి లోక కల్యాణం కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మాజీ వైస్ ఛైర్మన్ నందారం నరసింహ గౌడ్





**అమీన్ పూర్, జూలై 24:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు ఎన్ఎస్జీ యువసేన సభ్యుల సమక్షంలో మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో, పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో దేశాల నుంచి భారీ పెట్టుబడులను తెలంగాణకు రప్పించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడని కొనియాడారు. కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, ప్రజలకు మరింత సేవ చేసేలా దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, రఘుపతి రెడ్డి,శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,లింగం గౌడ్, భరత్ గౌడ్, సందీప్ గౌడ్, కార్యకర్తలు మరియు ఎన్ఎస్జీ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేగుంటలో మెడ్ ప్లస్ ఫార్మసీ స్టోర్ ప్రారంభం





**చేగుంట, జులై 24 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని మెదక్ రోడ్, గాంధీ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ ఫార్మసీ స్టోర్ ను దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "చేగుంట ప్రజలకు 24 గంటలు నాణ్యమైన మందులు అందుబాటు ధరల్లో లభించేలా మెడ్ ప్లస్ సంస్థ ముందుకు రావడం అభినందనీయం. ప్రజారోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఏఎంసీ ఛైర్మన్ తాడేం వెంగళరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సతీష్, రెడ్డిపల్లి సర్పంచ్ నర్సింహ, ఏఎంసీ డైరెక్టర్లు, మండల ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్

**- అధికారులను ఆదేశించారు**





**మెదక్ టుడే న్యూస్ జులై 24 మెదక్ జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్**
సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్.ఐ.ఆర్ నమోదు పై మెదక్ నియోజకవర్గ స్థాయి తాసిల్దారులు, సూపర్వైజర్లు , బిఎల్ఓ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా ఎస్.ఐ.ఆర్ నమోదు పై సూపర్వైజర్లు , బి ఎల్ వో లు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలని వారికి ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ దాదాపు 97% శాతం వరకు పూర్తయిందని, మిగిలిన మొత్తాన్ని నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.మెదక్ – 96%పాపన్నపేట,– 95% శంకరంపేట– ,100% రామాయంపేట–97 ,% హవేలీ ఘనపూర్,– 98% నిజాం పేట,96% నార్సింగ్ –99 ,%మండలాల్లో శాతం పూర్తికాగా, ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బీఎల్వోల నుంచి ప్రతిరోజూ పురోగతి నివేదికలు సేకరించాలని, ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని, బీఎల్ఏలు కౌన్సిలర్లను సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని . , పోలింగ్ కేంద్రం వారిగా మ్యాపింగ్ కానీ జాభితా బిఎల్ఏలకు ఇవ్వాలని, వారిని భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీఓ రమాదేవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు . గఫార్ మెదక్ డివిజన్ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ డ్యూటీనా?.. అక్రమ నిర్మాణాలకు కవచమా?

**- అనుమతులు లేకుండానే షెడ్ల నిర్మాణం.. చూసీచూడనట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు**





**కీసర మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా,జూలై,మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**
కీసర సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అనుమతులు లేకుండా కమర్షియల్ షెడ్లు,అదనపు అంతస్తుల నిర్మాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై అధికారులను ప్రశ్నిస్తే ప్రస్తుతం ఎస్ ఐ ఆర్ (ప్రత్యేక సమగ్ర పునశ్చరణ) ఎన్నికల విధుల్లో ఉన్నామని, అందువల్ల చర్యలు తీసుకునే పరిస్థితి లేదని సమాధానం చెబుతున్నారని స్థానికులు చెబుతున్నారు.అయితే ఇదే పరిస్థితిని కొందరు అక్రమ నిర్మాణదారులు అవకాశంగా మార్చుకుని షెడ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగడం వల్ల మున్సిపల్ శాఖకు రావాల్సిన ఫీజులు, అనుమతుల ఆదాయం కోల్పోతుండటంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కీసర సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక విచారణ చేపట్టి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఎస్ ఐ ఆర్ (ఎస్ ఐ ఆర్) విధులను సాకుగా చూపి అక్రమ నిర్మాణాలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# బీరంగూడ నుండి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వరకు బి ఆర్ ఎస్ వి

**- భారీ బైక్ ర్యాలీ: ప్రత్యేక ఆకర్షణగా నందారం నరసింహ గౌడ్ నాయకత్వం!**





**అమీన్ పూర్, జూలై 24:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాకు బీరంగూడ డివిజన్ నుండి అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందారం నరసింహ గౌడ్ ప్రత్యేక వ్యూహంతో, భారీ జనసందోహంతో కదిలి వెళ్లారు. ఆయన నాయకత్వంలో వందలాది వాహనాలతో సాగిన ఈ ర్యాలీ ధర్నా ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పటాన్చెరు నియోజకవర్గ ప్రజానాయకులు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆశీసులు మరియు ప్రత్యక్ష ఆదేశాల మేరకు నందారం నరసింహ గౌడ్ ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు. బీరంగూడ నుండి ఇందిరా పార్క్ వరకు సుమారు 400 నుండి 500 మందికి పైగా యువకులు, బి ఆర్ ఎస్ వి కార్యకర్తలు కార్లు, బైకులతో భారీ కాన్వాయ్‌గా కదిలి ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని గట్టిగా వినిపించారు.ఈ భారీ బైక్ ర్యాలీకి అడుగడుగునా నాయకులు నందారం నరసింహ గౌడ్ నాయకత్వ ప్రతిభ స్పష్టంగా కనిపించింది. కార్యకర్తలను సమన్వయం చేస్తూ, స్వయంగా ముందుండి నడిపించిన ఆయన.. స్థానిక యువతలో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. "ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెన్నంటి ఉంటూ, విద్యార్థి, యువజన సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బి ఆర్ ఎస్ శ్రేణులు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నాయి" అని స్పష్టం చేశారు. నరసింహ గౌడ్ చేపట్టిన ఈ భారీ శక్తి ప్రదర్శన పటాన్చెరు రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు, ఎన్ ఎస్ జి యువసేన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి:

**కుల్చారం సర్పంచ్ దేవనగారి శేఖర్**




**కొల్చారం జులై 24, 2026 ( మెదక్ టుడే న్యూస్):**
వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ దేవనగారి శేఖర్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని అన్నారు. మొక్కలు ఎక్కువగా పెంచి వాటిని సంరక్షిస్తే వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగా పండుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ ప్రభాకర్, వార్డు సభ్యులు ఎండుగుల కృష్ణ, సత్యనారాయణ, షేకులు, ప్రవీణ్, ఏఎన్ఎం జుబేదా బేగం, ఆశా వర్కర్లు స్వరూప, కవిత, గ్రామస్తులు చింతల కృష్ణ, కోరంపల్లి గోపి, శ్రీధర్, ఆశన్నగారి శ్రీశైలం, చింతల బాలరాజ్, చింతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ టుడే దిన పత్రిక

శనివారం, 25 జూలై 2026

# మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

**హోంగార్డు కుటుంబాల సంక్షేమానికి అండగా ఉంటాం**
**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

మెదక్,జూలై,24,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )
మెదక్ జిల్లాలో ఇటీవల విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హోంగార్డు ఎం. శివరాం, గుండెపోటుతో మృతిచెందిన హోంగార్డు టీ. మహేందర్ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులకు ఎస్పీ చెక్కులను అందించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎస్పీ వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతుడు శివరాం కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎస్పీ.. ఆయన పిల్లల చదువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీటెక్ పూర్తి చేసిన శివరాం కుమారుడు



ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న విషయం తెలుసుకుని, అతని విద్యార్హతలు, ఇతర వివరాలను సేకరించారు. ఉద్యోగం కల్పించే విషయంలో తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మహేందర్ భార్య ప్రస్తుతం ఎలాంటి ఉపాధి లేక ఇంటివద్దే ఉంటున్న విషయం తెలుసుకున్న ఎస్పీ.. ఆమె విద్యార్హతలు, ఉద్యోగ అవకాశాల గురించి ఆరా తీశారు. ఆమెకు ఉద్యోగం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. కుటుంబ సభ్యుల సంక్షేమానికి అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్ఐ శైలేందర్, ఆర్ఎస్ఐ నరేష్, రైటర్ శ్రావణ్, మృతుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం.



దౌల్తాబాద్ జూలై 24
జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకుని సిద్దిపేట జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన ముత్యాల నర్సింలు రజక ధమ్మచారి, మహమ్మద్ సుల్తాన్ ఉమర్ లకు ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 11:00 గంటలకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం తెలిపారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు గ్రహీతలకు దౌల్తాబాద్ మండల కేంద్రం శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్, రామాయంపేట రోడ్ లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహనీయుల సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, బుద్ధుడు – మహాత్మా జ్యోతిరావు పూలే–డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల ప్రచారం, సామాజిక చైతన్యం, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసినందుకు బీఎస్ఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు రజక ధమ్మచారికి జాతీయ "గౌతమ బుద్ధ" అవార్డు లభించింది.అలాగే సమాజ సేవ, విద్య, మానవతా కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందించినందుకు సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ సుల్తాన్ ఉమర్‌కు "జాతీయ సేవ రత్న" అవార్డు లభించిన సందర్భంగా వారిని కూడా ఈ వేదికపై ఘనంగా సన్మానించనున్నారు.ఈ కార్యక్రమాన్ని బీఎస్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ, బుద్ధ విహార్ మైత్రి సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ, ధమ్మపద ఫిలోమత్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.కాబట్టి బౌద్ధ అభిమానులు, అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామిక వాదులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు శంకర్ బోధి, ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు,కోశాధికారి సాయిబాబు, జిల్లా కమిటీ కమిటీ సభ్యులు తిరుపతి రావు, నాగరాజు, తిరుపతి, బాలపోచయ్య, మెండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ నినో ప్రభావంపై అప్రమత్తం కావాలి.. రైతులకు పూర్తి మద్దతు అందించాలి: సీఎస్ సంజయ్ జాజు




మెదక్,జూలై,24,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )
రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం కారణంగా వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధికారులు సమన్వయంతో ఎదుర్కొని రైతులకు పూర్తి స్థాయిలో అండగా నిలవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు ఆదేశించారు.శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి ఎల్ నినో పరిస్థితులు, పంటల వైవిధ్యీకరణ, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై వివిధ శాఖల ప్రధాన కార్యదర్శులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మార్కెట్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని




సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికలు నిజమవుతున్న నేపథ్యంలో అధికారులు ఆలస్యం చేయకుండా రైతుల వద్దకు వెళ్లి పరిస్థితులను వివరించి అవగాహన కల్పించాలని చెప్పారు. కేవలం వరికే కాకుండా పత్తి సహా దాదాపు 20 పంటలకు కనీస మద్దతు ధర ( ఎంఎస్ పి) అమలులో ఉందని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. మార్కెట్ ధర ఎంఎస్పీ కంటే తగ్గితే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతుల్లో ఉన్న అపోహలను తొలగించాలని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఆదాయం తగ్గదని, కొన్ని సందర్భాల్లో మరింత లాభదాయ కంగా ఉండే అవకాశముందని తెలిపారు. కూరగాయల సాగును ప్రోత్సహించాలని, అవసరమైతే ధరలు పడిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.యూనిఫాంల పంపిణీలో జాప్యం ఉండొద్దు: కలెక్టర్ ప్రతిమా సింగ్వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ విద్యా, వ్యవసాయ, డీఆర్డీఏ, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి విద్యార్థికి వెంటనే ఒక జత యూనిఫాం అందజేసి, ఆగస్టు 30లోపు రెండు జతల యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. వస్త్రాల సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక బృందాల ద్వారా పర్యవేక్షించాలని సూచించారు.అలాగే ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే నీటి సమస్యలను రైతులకు వివరించి, ప్రత్యామ్నాయ పంటలపై రైతు వేదికలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.గత సంవత్సరం, ప్రస్తుత ఏడాది సాగు వివరాలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ: మండల విద్యాధికారి గజ్జేల కనకరాజు.





దౌల్తాబాద్, జూలై 24
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థినులకు ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థినులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శారద, సీఆర్టీలు మంజుల, రమాదేవి, అనిత, మమత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి..

**- ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి చేద్దాం**
**- భూగర్భ జలాల పెంపు, సంరక్షణ కు కృషి చేయాలి**
**- వీబి జీ రామ్ జీ లో భాగం గా భూ గర్భ జలాల పెంపుకు వెంటనే పనులు చేపట్టాలి**
**- మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్,జూలై,24,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )
వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసి పట్టాలనిఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి భూగర్భ జలాల పెంపు, సంరక్షణ కు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారంకలెక్టరేట్ విడియో కాన్ఫెరెన్స్ హాల్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వీబి జీ రామ్ జీ లో భాగం గా భూ గర్భ జలాల పెంపు కార్యక్రమంపై ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏపీఓలతో మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (వీబీ–జీ రామ్‌జీ) పథకం అమలు,






జిల్లాలో పటిష్టంగా అమలు కావాలన్నారు.భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు ప్రజలందరూ ఇంకుడు గుంతలు నిర్మించేలా యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.వర్షపు నీటి ప్రతి చుక్కను భూమిలోకి పంపించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ,నీటి భద్రత కోసం ఫామ్ పాండ్‌లను, వ్యక్తిగత ఫామ్ పాండ్‌లు, బోరుబావి రీఛార్జ్ పిట్‌లు, వర్మి–కంపోస్ట్ యూనిట్లు, పర్కోలేషన్ ట్యాంకుల నిర్మాణం లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు, కొంటె సాకులతో కాలాన్ని వృధా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు .ప్రతి మండలంలో ఎంపీడీవో ఎంపీవో ఏపీవో సమన్వయంతో పటిష్ట కార్యచరణ ద్వారా పూర్తి చేయాలన్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కోవడానికి ప్రభుత్వ పరంగా మన వంతు సహకారం అందించాలని రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల,ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏ పీ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కోనాయిపల్లిలో ఎస్ఐఆర్ పూర్తి.. అంగన్వాడీ టీచర్ మంజులకు ఘన సన్మానం.



దౌల్తాబాద్, జూలై 24 )దౌల్తాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయడంలో విశేష కృషి చేసిన అంగన్వాడి టీచర్ మంజులను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంజుల అంకితభావంతో పనిచేసి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటింటికీ వెళ్లి ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంలో ఆమె చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొని మంజులకు శుభాకాంక్షలు తెలిపారు.

# స్కూల్ బస్సు కింద పడి యూకేజీ విద్యార్థిని మృతి

**- చౌదర్‌గూడ మండలం కాస్లాబాద్‌లో విషాదం**
**- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు**

(స్పెషల్ కరస్పాండెంట్)షాద్‌నగర్,జూలై,24,మెదక్ టుడే న్యూస్
రంగారెడ్డి జిల్లా చౌదర్‌గూడ మండలం కాస్లాబాద్ గ్రామంలో శుక్రవారం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. స్కూల్ బస్సు కింద పడి యూకేజీ చదువుతున్న చిన్నారి సహస్ర మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కాస్లాబాద్ గ్రామానికి చెందిన కృష్ణయ్య--మనీష దంపతుల కుమార్తె సహస్ర స్థానిక అబ్యాస్ విద్యాపీఠం పాఠశాలలో యూకేజీ చదువుతోంది. ప్రతిరోజులాగే శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన చిన్నారి, సాయంత్రం స్కూల్ బస్సులో ఇంటి వద్దకు చేరుకుంది. స్థానికుల కథనం ప్రకారం, చిన్నారిని దించిన అనంతరం డ్రైవర్ బస్సును వెనక్కి తీస్తుండగా వెనుక ఉన్న సహస్రను గమనించకపోవడంతో ప్రమాదం జరిగింది.తీవ్రంగా గాయపడిన చిన్నారిని స్థానికులు వెంటనే షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రమాదానికి స్కూల్



బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ స్థానికులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల రవాణాలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి స్కూల్ బస్సుకు సహాయక సిబ్బందిని తప్పనిసరిగా నియమించాలని వారు కోరారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకు న్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభి ంచారు.ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు,డ్రైవర్ నిర్లక్ష్యం, స్కూల్ యాజమాన్యం బాధ్యతలపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ విషాద ఘటనతో పాఠశాల బస్సుల భద్రత, డ్రైవర్ల అప్రమత్తత, విద్యార్థుల రవాణా వ్యవస్థపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. చిన్నారుల ప్రాణాల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..